## దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు ఆర్సిఓ షకీనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్, తెలుగు, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, కామర్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ, జియాలజీ, కంప్యూటర్ సైన్స్, సబ్జెక్ట్‌లను బోధించుటకు అతిథి ఆధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు తెలిపారు. పీహెచ్డీ, నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులను నల్లగొండ జిల్లాలోని ఆర్సిఓ కార్యాలయం నందు జూలై 6 వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 08682 - 224566 ను సంప్రదించాలని సూచించారు.

అనుదినం జనపక్షం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 30 జూన్ 2023

## సీట్ల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని డాన్ బోస్కో అకాడమిలో నిర్వహిస్తున్న చండూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి గ్రూపులలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్సీఓ హెచ్.అరుణ కుమారి గురువారం ఒక ప్రకటన తెలిపారు. మార్చి 2023 పదవ తరగతిలో 9.5 శాతంపైగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు చండూరు కళాశాలలో సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు జతపరిచి దరఖాస్తులను ప్రిన్సిపాల్‌కు అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7995010669 సంప్రదించాలని సూచించారు.

# అట్టహాసంగా తుంగతుర్తి ప్రగతి నివేదన సభ

- 2లక్షలకు పైగా ప్రజలు హాజరు
- మున్సిపల్ భవన్ ఇండోర్ స్టేడియం ఇంటిగ్రేటెడ్ మార్కెట్లకు శంకుస్థాపనలు
- కళాకారులతో నృత్య ప్రదర్శనతో ర్యాలీ
- తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.6500 కోట్లతో అభివృద్ధి పనులు
- మూడోసారి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలి
- మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం తుంగతుర్తి నియోజకవర్గం ప్రగతి నివేదన బహిరంగ సభ అట్టహాసంగా నిర్వహించారు. సభకు రెండు లక్షలకుపైగా ప్రజలు తరలివచ్చారు. జనగాం రోడ్డు పోలీస్ స్టేషన్ నుండి సభాస్థలి వరకు కళాకారుల నృత్య ప్రదర్శనలతో, డప్పు వాయిద్యాలతో, మహిళల కోలాటాలతో, సంబరాలు అంబరాన్నంటేలా ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు మొత్తం 40 వేల మంది కార్యకర్తలతో మంత్రులు భాగస్వాములై ర్యాలీ నిర్వహించారు.సభకు హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డిలకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా రూ.60 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ వినాయక దేవాలయం ఎదురుగా ఉన్న స్థలంలో రూ.5 కోట్లతో చేపట్టే మున్సిపాలిటీ నూతన భవనానికి, రూ.2కోట్లతో ఏర్పాటు చేయనున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ 15 కోట్లతో చేపట్టినున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఆడిటోరియం, 40 కోట్లతో అమృత్ 2.0 పథకం కింద మంచినీటి ట్యాంకులు పైప్‌లైన్ల నిర్మాణానికి మంత్రులు కేటీఆర్ ,జగదీశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. తుంగతుర్తి నియోజకవర్గం లో రూ.6500 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. నాటి పాలనలో రక్తపాతంతో ఊర్ల ముందు స్మారక గద్దెలతో దర్శనం ఇచ్చిన పల్లెలు నేడు కాళేశ్వరం జలాలతో పచ్చదనంతో శోభిల్లుతున్నాయన్నారు. రూ.77 కోట్లతో బిక్కేరుపై ఆరు చెక్ డ్యాముల నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను కాపాడుకోగలిగేమన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా తుంగతుర్తి నియోజకవర్గం లో 478 చెరువులను కుంటలను 199 కోట్లతో అలుగు కట్టల మరమ్మతులు చేసుకోగలిగామన్నారు.2000 కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణాన్ని చేపట్టి నియోజకవర్గంలో ప్రమాదాలకు అడ్డుకట్ట విషయమన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో కాన్పు జరిగిన వారికి 8745 కేసీఆర్ కిట్ నియోజకవర్గంలో ఇచ్చామన్నారు.అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు అయితే ఇచ్చే నగదు ప్రోత్సాహకాన్ని 15 కోట్లు వారి అకౌంట్లో జమ చేశామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 1100 మంది రైతు కుటుంబాలకు 5 లక్షల రూపాయల రైతు బీమా అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మూడోసారి గాదరి కిషోర్ కుమార్ కి ఓటు వేసి గెలిపించాల్సించాలని కోరారు. గతంలో 2000 ఓట్ల మెజారిటీతో గెలిపించిన మీరు రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేసి నలభై వేల ఓట్ల మెజారిటీతో గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి నివేదన కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, ఫైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్య యాదవ్, రవీందర్ నాయక్, భాస్కరరావు, నాయకులు నల్గొండ జిల్లా చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్ రావు, జిల్లా రైతుబంధు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.














## భక్తి,త్యాగం,కరుణలకు ప్రతి రూపమే బక్రీద్

- మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

భక్తి,త్యాగం,కరుణలకు బక్రీద్ ప్రతి రూపమని, సమాజ హితాన్ని కోరుకునే పర్వదినమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ఈద్గ వద్ద జరిగిన బక్రీద్ పర్వదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు అలాయ్ బలాయ్ చేసుకున్నారు .అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సర్వమత సౌభ్రాతృత్వానికి తెలంగాణ ప్రతీకగా నిలిచిందన్నారు. గంగా, జమునా, తెహజీబ్ ను కాపాడుకుంటూ తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగిస్తున్నామన్నారు.స్వరాష్ట్రంలో సూపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. మైనారిటీ సంక్షేమంతో పాటు మైనారిటీలను ఉన్నత విద్యావంతులు గా తీర్చి దిద్దేందుకు మైనారిటీ గురుకులాలు నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు.



## త్యాగం, దాన గుణాలకు ప్రతీక బక్రీద్

మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్యాగం దాన గుణాల ప్రతీక బక్రీద్ పండగ అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాలు, దానాలు చేయడమే ఈ పండుగకు ముఖ్యమని తెలిపారు. పేదలు మాంసంతో సంతోషంగా పండగ జరుపుకునేందుకు మాంసం దానం చేస్తారని చెప్పారు. లేనివారికి దానం చేయడంలో ముస్లింలు ఎప్పుడు ముందుంటారని చెప్పారు. తోటి వారి సంతోషాల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని అందులో భాగంగానే బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భావాండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

### పాత కక్షల నేపథ్యంలో ..
# పట్టపగలే ఒకరిపై కత్తితో దాడి తీవ్ర గాయలు

స్థలంలోనే ద్విచక్ర వాహనం, కత్తి వదిలి వెళ్లిన దుండగులు

నవతెలంగాణ-సూర్యాపేట





జిల్లా కేంద్రంలో పట్టపగలు యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టపగలే కొందరు యువకులు బీభత్సం సృష్టించారు. జనాలు చూస్తుండగానే ఆ దుండగులు ఓ వ్యక్తిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. తమ వెంట తెచ్చుకున్న కత్తి, రాళ్లతో ఆ వ్యక్తిపై దాడి చేశారు. దీంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన యువకుడు చీకూరి సంతోష్‌పై అందరూ చూస్తుండగానే నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. చాకచక్యంగా వ్యవహరించిన బాధితుడు తీవ్రగాయాలతో వారి నుంచి తప్పించుకుని పోలీస్ స్టేషన్ చేరుకున్నాడు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం....పట్టణంలోని తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన చీకూరి సంతోష్, మామిళ్లగడ్డ ప్రాంతానికి చెందిన బంటిల మధ్య పాత కక్షలు ఉన్నాయి.గతంలో బంటి పై హత్యాయత్నం చేసిన బాధితుడు ప్రస్తుతం కేసును అనుభవిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బాధితుడైన సంతోష్ వ్యక్తి గత అవసరాల మేరకు పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే తెలంగాణ తల్లి విగ్రవం వద్ద ఉన్న ఫైనాన్స్ బ్యాంకు నుండి వస్తుండగా గమనించిన ప్రత్యర్థులు విచక్షరహితంగా కత్తి పొడిచారు.అదేవిధంగా రాళ్లతో తీవ్రంగా గాయపరిచారు. బండరాయితో మోదారు. ప్రాణాలను దక్కించుకునేందుకు బాధితుడు గట్టి ప్రయత్నం చేశాడు.ఈ క్రమంలో అత్యంత రద్దీ ప్రాంతం కావడంతో సమీప ప్రాంతాల ప్రజలు గమనించి దుండగులను అడ్డుకున్నారు. జనం గుమికూడటంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి నుంచి తప్పించుకున్న యువకుడు పోలీస్ స్టేషన్ చేరుకున్నాడు. బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే ఈ దాడి ఘటనకు గల కారణాలు పాత గొడవలే అని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దుండగులు వదిలిపెట్టిన బైకులు, వారు వాడిన కత్తి ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.నిందితులలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే పట్టపగలే.. ఇలా కత్తి, రాళ్ళ తో దుండుగులు వీరంగం సృష్టించడంపై ఒక్కసారిగా జిల్లా ఉలిక్కి పడింది



## జగదీశ్ రెడ్డిని కలిసిన ఆలేరు మార్కెట్ పాలకవర్గ సభ్యులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని గురువారం మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మెన్ పో రెడ్డి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, మోతిరామ్ నాయక్, గుంటి శ్రీశైలం యాదవ్, ఎగ్గ అశోక్, భూసాని వెంకటేష్, ఆలేరు పురపాలక కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, కర్రే అశోక్, రైతు విభాగం అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## అండర్‌పాస్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



పట్టణంలోని రైల్వే గేట్ అండర్‌పాస్ పనులను గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపరిశీలించారు. పనులు చేస్తున్న సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బి పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, మాజీ మార్కెట్ చైర్మెన్ జూకంటి శంకర్, మాజీ వైస్ చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

## పాల సంఘం అధ్యక్షునిగా సత్యనారాయణయాదవ్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షునిగా గుండెబోయిన సత్యనారాయణయాదవ్, డైరెక్టర్లుగా బల్కె ప్రమీల, గుండెబోయిన గాలయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బల్కె శ్రీను, ఊదరి వెంకటయ్య, ఐనాల నాగమణి, అరిగె బీరయ్య, బల్కె ఎల్లప్ప, ఎల్ల ప్రభాకర్‌రెడ్డి, ఎన్నికల అధికారి ముస్కు మాధవరెడ్డి పాల్గొన్నారు.

### పాలసంఘం చైర్మెన్‌గా వడ్ల స్వామి

**ఆలేరు రూరల్ :** మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో కృషి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా వడ్ల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . నూతన డైరెక్టర్లుగా చౌడబోయిన



కనకయ్య ,వడ్ల ఉప్పలయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, డైరెక్టర్లు స్వామి, నరసయ్య ,మల్లేష్ ,మైసయ్య, మహాలక్ష్మి, స్వామి, దేవయ్య, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.**
**File No.A.A/C.F/No. 4 Of 2023**

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen.., ...Disputant.

And

1. Mr.Tirumalasetti.Kranthi., S/o.Krishna Mohan , DOB:14-01-1986, Occ: Business.,Chandamama Bakery, Huzurnagar road, Kodad, R/o.H.No.188/A/1, Huzur nagar road, Kodad (po& mdl), Suryapet Dist.
2. Mr.Pokala.Veerababu, S/o.Guruswamy, DOB:04-10-1979, Occ: SGT MPPS Karivirala,Munagala(mdl), Suryapet(dst), H.No:-2-79,Near Government School, Polenigudem(vi),Bethavolu(po), Chilukur (mdl), Suryapet(dst).
3. Mrs.Sayana.Rajini., W/o. Ramakrishna, DOB:01-01-1973, Occ: JR ASST at The Krishna Milk Products, Chittinagar, Vijaya wada., R/o.H.No:4/A Krishna Residency, Marlapalem road, Sri Krishna nagar, Gannavaram, Krishna(dt).
4. Mr.Mudragadda.Venkata Kutumba Rao, S/o.Radha Krishna Murthy, DOB:12-05-1970,Occ:Bussiness, SRI TECH TOOLING AIDS, H.No.15-21-215, Sreenadha Recidency Balaji Nagar, Kukatpally, Hydrebad. R/o.H.No.10-24/1, Vinayaka Nagar, Near Lions Eye Hospital, Bala nagar, Hal, Hydrebad.

...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 24-07-2023 at 11.00 A.M.at district register office municipal complex ,nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //
**DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.**
**File No.A.A/C.F/No. 8 Of 2023**

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen.., ... Disputant.

And

1. Mr.Ganna.Kishore, S/o.Rajyamaiah, DOB:13-05-1981, Occ:Financial business and agriculture, R/o.H.No.2-4, Ramapuram village, Chilukur (mdl), Nalgonda (dist).
2. Mr.Tipirisetty.Vijay Kumar, D/o.Dasharadha, DOB:10-08-1986, Occ: S.G.T EMP ID:1960305 At MPPS, Mellacheruvu., R/o.H.No:1-50, Ramapuram (vi), Chilukur (mdl), Nalgonda(dist)
3. Mr.Tipirisetty .Manohar, S/o.Apparao, DOB:11-06-1985, Occ: S.G.T At MPPS, kindithanda , Mellacheruvu (mdl).,Suryapet(dist). R/o.H.No:1-20 , Ramapuram (vi), Chilukur(mdl), Nalgonda(dist)
4. Mr.Palla.Veerupaksha S/o, Bhaskar Rao, DOB:28-06-1987, Occ: Jr Asst, At ZPHS Tellabally., R/o.H.No:2-11., Ramapuram (vi), Chilukur(mdl), Nalgonda(dist)

...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 24-07-2023 at 11.00 A.M.at district register office municipal complex ,nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //
**DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.**
**File No.A.A/C.F/No. 5 Of 2023**

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen.., ... Disputant.

And

1. Mrs.Kadari. Sruthi, W/o.Murali, DOB: 01-01-1990, Occ: House Wife, R/o. H.No. 1-22, Chennaipalem village, Thripu raram mandal, Nalgonda Dist.
2. Golla. Venkatadurgaprasad, S/o.Narsaiah, DOB:16-03-1968, Occ: Business, R/o.H.No.10-86,Seetharampuram Miryalaguda Mandal, Nalgonda Dist.
3. Annekapa. Suresh, S/o.Yellaiah, DOB: 12-03-1994, Occ: Cable Network Business At Nidmanoor village and mandal, Nalgonda Dist., R/o.H.No.6-23,Gram panchayath street Nidmanoor Mandal, Nalgonda Dist
4. Yeluguri.Madhusudhanreddy, S/o.peddireddy, DOB:10-04-1992, Occ: Junior Line Man At TSSPDCL, Miryalaguda mandal Nalgonda Diat., R/o.H.No. Nilaigudem village, Thripuraram mandal Nalgonda Dist.

...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 24-07-2023 at 11.00 A.M.at district register office municipal complex ,nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //
**DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.**
**File No.A.A/C.F/No. 7 Of 2023**

Between:-
Shriram chits private limited.. kodad branch, Rep. By its Manager / foremen.., ...Disputant.

And

1. Mr.Ganna.Kishore, S/o.Rajyamaiah, DOB:13-05-1981, Occ:Financial business and agriculture,R/o.H.No.2-4, Ramapuram village, Chilukur (mdl), suryapet (dist).
2.Thipirisetty.Sateesh, S/o.Venkata Ramana, DOB:30-07-1985, Occ: Manager at Dolcera Information Technology services pvt.ltd, Hydrebad., R/o.H.No.1-49, Ramapuram village, Chilukur (mdl), suryapet (dist).

...Defendants/Opponents/Respondents.

Whereas the above name disputant filed the dispute against all the opponents for non-payment of subscription U/s of chit fund act ,1982.you are hereby required to appear before the deputy register of chit /arbitration nalgonda in person or by pleader duly on 24-07-2023 at 11.00 A.M.at district register office municipal complex ,nalgonda as to show cause why this application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time no counter is filed, the case will be disposed off in its merits as exparte.

//By order the Dy. Register of Chits / Arbitration ,nalgonda Town & dist //
**DEPUTY RGISTRACHITS/ARBITRATOR NALGONDA DISTRICT DISTRICT REGISTRAR OFFICE MUNICIPAL COMPLEX NALGONDA.**

**PUBLIC NOTICE**

All the public in general are hereby informed that one **Sri Tigulla Yadagiri, S/o. Anjaiah, R/o. Nakrekal Village and Mandal** is proposing to mortgage his / her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

**SCHEDULE OF THE PROPERTY**

Vacant place to an extent of 363 Sq.Yards equivalent to 303.51 Sq.Meters in Sy.No. 196 of Nakrekal Revenue Village situated at Block No.21, Nakrekal Municipality, Nakrekal Mandal, Nalgonda District and bounded by:-
**North:** Plot of Pannala Indra Reddy
**South:** Vacant place of Valishetty Buchaiah **East:** 12 Feet Way
**West:** 12 Feet Way

**M.ESHWAR KUMAR**
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road,
Suryapet,Cell:9848198660.

**PUBLIC NOTICE**

All the public in general are hereby informed that one **Smt. Pasunuti Janakamma,W/o. Ramulu, R/o. Nakrekal Village and Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

**SCHEDULE OF THE PROPERTY**

Vacant place to an extent of 190 Sq.Yards equivalent to 158.86 Sq.Meters in Sy.No. 421/A5 of Nakrekal Revenue Village situated at Block No.13, Nakrekal Municipality, Nakrekal Mandal, Nalgonda District and bounded by:-
**North:** Plot of Vendor (Yasaram Sailu @ China Sailu) **South:** Plot of Bachupalli Venkateshwar Rao **East:** 30 Feet Way
**West:** Plot of Vendor (Yasaram Sailu @ China Sailu)

**M.ESHWAR KUMAR**
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road,
Suryapet,Cell:9848198660.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం 30 జూన్ 2023



## సంక్షేమం, అభివృద్ధిని చూసి చేరికలు

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆయా పార్టీల కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాలను అభివృద్ధి చేసి తెలంగాణను అగ్రభాగంలో ఉంచుతున్నారని చెప్పారు. అలాంటి కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. గ్రామానికి చెందిన కుసుమా రవి కుమర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మా వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్రా మల్లయ్యయాదవ్, జరిపోతుల రాముడుగౌడ్, కట్ట మల్లేష్‌గౌడ్, అమరావతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జిగా అవ్వారి భాస్కర్

నవతెలంగాణ-చండూరు



అఖిల భారత పద్మశాలి సంఘం మీడియా విభాగం అధ్యక్షులు అవ్వారి భాస్కర్‌కు అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలను సంఘ అధ్యక్షులు కందగట్ల స్వామి అప్పగించారు. ఈ మేరకు నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు అవ్వారి భాస్కర్‌ని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం మాట్లాడుతూ అవ్వారి భాస్కర్ ఆధ్వర్యంలో యువజన సంఘం పటిష్టమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి యువజన విభాగం అధ్యక్షుడు ప్రతమేష్ కోటే సమన్వయంతో వివిధ రాష్ట్రాల యువజన సంఘం బాధ్యులను ప్రోత్సహిస్తూ, వారికి తగిన దిశానిర్దేశం చేస్తూ దేశవ్యాప్తంగా పర్యటించి యువజన సంఘాలను పటిష్టం చేస్తానని, రాజకీయాలలో యువత పాత్ర పెరగాలన్నారు. అనంతరం అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథం, మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల, చేనేత విభాగం అధ్యక్షులు యర్రమాద వెంకన్న నేత, రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్ తదితరులు భాస్కర్‌ని ఘనంగా సన్మానించారు.

## గుంతలమయంగా రహదారి

నవతెలంగాణ-చండూర్



ఇటీవల కురుస్తున్న వర్షాలకు స్థానిక మున్సిపల్ కేంద్రంలో కసాల క్రాస్‌రోడ్, బస్టాండ్ సమీపం రహదారులు గుంతలు గుంతలుగా ఏర్పడి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కడ ఏ గుంత పెద్దగా ఉన్నాయో అని భయపడుతున్నారు. ఈ రోడ్డు డబల్ రోడ్డుగా ఏర్పాటు చేయాలని రూ.30 కోట్ల రూపాయలతో మంత్రి కేటీఆర్ జనవరి నెలలో శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న నేటికి పనులు ప్రారంభించలేదు. దీంతో కొద్దిపాటి వర్షానికే మురుగునీరు చేరి రోడ్డు అంతా చిత్తడిగా మారుతుంది. అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోనిబ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో చౌడంపల్లి నుండి బ్రాహ్మణ వెల్లెంల(గొల్లోంబావి )కట్టె మిషన్ వరకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న మట్టి రోడ్డు పనులను గురువారం మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, ఉప సర్పంచ్ వెల్లెంల గోపాల్‌రెడ్డి, వార్డ్ మెంబర్ సోమనబోయిన యాదయ్య, గుత్తా నర్సిరెడ్డి, మోదుగు శేఖర్‌రెడ్డి, బొడిగె స్వామి, సోమనబోయిన నర్సింహా (పెద్దగోళ్ళ ), సోమనబోయిన వెంకన్న, బింగి శ్రీను, సోమనబోయిన లింగయ్య, సోమనబోయిన లక్ష్మణ్, సోమనబోయిన మహేష్, సోమనబోయిన స్వామి, సోమనబోయిన యాదగిరి, సోమనబోయిన కృష్ణయ్య, బింగి సాయిరాం, సోమనబోయిన రవి, సోమనబోయిన మల్లేష్, సోమనబోయిన మధు, సోమనబోయిన నాగరాజు, విశ్వనాధుల లింగాచారీ, సోమనబోయిన నర్సింహా, సోమనబోయిన గిరి, సోమనబోయిన యాదయ్య, సోమనబోయిన మల్లేష్, సోమనబోయిన మధు (చిన్న )సోమనబోయిన లింగయ్య, విశ్వనాధుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర



ప్రతి పేదవాడికి నేనున్నానని భరోసా ఇస్తూ బాధితులకు ఆర్థిక సహాయం చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్. అందులో భాగంగా మండలంలోని కోమటికుంట తండ గ్రామంలో గురువారం యాక్సిడెంట్‌లో చేయి విరిగి బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన రమావత్ వంశి, పక్షవాతంతో బాధపడుతున్న రమవాత్ రూప్ల, రమావత్ దీప్లా, అనారోగ్యానికి గురై చనిపోయిన రమావత్ మంగ్తా అతని భార్య రమావత్ బుజ్జి, పిల్లలను పరామర్శించి, ప్రతి కుటుంబానికి రూ.5వేల చొప్పున నాలుగు బాదిత కుటుంబాలకు మొత్తం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటికుంటతండా గ్రామ సర్పంచ్ బాణావత్ శంకర్, సర్పంచులు నడ్డి లింగయ్య యాదవ్, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బాలగోని యల్లయ్య గౌడ్, టిఆర్ఎస్వి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్, పులిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మయ్య, వార్డు మెంబర్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ జావిద్ మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డుకు చెందిన మొహమ్మద్ జానీ కుమారుడు మొహమ్మద్ జావీద్ మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నేతి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేతి అభిమానులు గురువారం స్థానిక మెయిన్ సెంటర్‌లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేతి విద్యాసాగర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, నేతి అభిమానులు పాల్గొన్నారు.అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ వేరువేరుగా నేతి విద్యాసాగర్‌ను ఆయన స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వస్త్రాలంకరణ వేడుకల్లో ఎమ్మెల్యే

**చింతపల్లి :** చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొన్ రెడ్డి రాములు, అనిత కుమారుడు విఘ్నేష్, కుమార్తె అనూషల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం మాల్ పట్టణంలోని జయ పంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాను యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డి, సింగర్ విండో డైరెక్టర్ అందేకర్ అశోక్ , కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య, మాజీ సర్పంచ్ నాదరి రమేష్, మాల మహానాడు మండల అధక్షులు గోరటి మహేష్, పగడాల జంగయ్య,డాన్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రూప్-4'కు సకాలంలో హాజరుకావాలి

● పరీక్షా ప్రారంభానికి 15 నిమిషాల ముందే గేట్‌ల మూసివేత

● జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రేపు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాలు ఉన్నందున అభ్యర్థులు గంట ముందుగా సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే గేట్లు మూసివేయనున్నట్లు తెలిపారు. ఉదయం పేపర్-1 పరీక్ష ఉదయం 9.45 గంటలు దాటిన తర్వాత, మధ్యాహ్నం 2.15 తరువాత ఎగ్జామ్ సెంటర్లలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధన నేపథ్యంలో అభ్యర్థులు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా సకాలంలో ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 188 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు, 53 213 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అగుతున్నట్లు తెలిపారు. నల్లగొండ డివిజన్‌లో 110 పరీక్ష కేంద్రాల్లో 32,117 మంది, మిర్యాలగూడ డివిజన్ లో 60 పరీక్ష కేంద్రాల్లో 16,152 మంది, దేవరకొండ డివిజన్ లో 18 పరీక్ష కేంద్రాల్లో 4,944 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అగుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా నిర్వహణకు 38 రూట్ లు ఏర్పాటు చేసినట్లు, రూట్ అధికారులుగా తహశీల్దార్‌లు, ఎంపీడీఓలను, జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లలోకి ప్రవేశించే ముందు సంబంధిత అధికారులకు అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు, ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డ్ లేదా ఎదైనా గుర్తింపు కార్డ్ చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక వేళ అభ్యర్థి కాకుండా వేరే వ్యక్తులు హాజరైనట్లు గుర్తిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## త్యాగం, దాన గుణాలకు ప్రతీక బక్రీద్ పండుగ..!

● శుభాకాంక్షలు తెలిపిన గుత్తా, భాస్కర్‌రావు



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజక వర్గ సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ దానం, సాయం, త్యాగం వంటి సుగుణాలను ప్రతిబింబింపజేస్తుందని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ



చిట్యాలటౌన్

పండుగ సమస్త మానవాళికి ఆదర్శనీయమన్నారు. ప్రపంచమంతటా శాంతియుతంగా ఉండేలా ఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీ అందాలని.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అవంతిపురం 7.20 ఎకరాల స్థలం కేటాయించి ఈద్గా నిర్మించినందుకు ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మోశిన్ అలీ, ఖాదర్, మాజీద్, సలీం, ఇలియాస్, వలివుల్ల, రయాజ్,మస్జిద్ కమిటి



నకిరేకల్

బాబా బాయి, కుర్బాన్ అలీ, సర్వర్, గౌస్ బాయి, భీమ్లా నాయక్, ఇతర మైనారిటీ నాయకులు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్ :** బక్రీద్ పండుగ సందర్భంగా చిట్యాలలో గురువారం ముస్లిం సోదరులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఈద్గా వద్ద ప్రార్ధనలు చేసిన వారికి సీపీఐ(ఎం) మండల బృందంతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, జొర్రిగల వెంకన్న, మైనార్టీ నాయకులు బషీర్, గౌస్, జావిద్, ఎండీ. రఫీ, జహంగీర్, సలీం



నల్లగొండకలెక్టరేట్

తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

**నల్లగొండకలెక్టరేట్ :** బక్రీద్ పర్వదినాన్ని జిల్లా కేంద్రంలో ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లీం మత పెద్ద ఎహసానుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఈద్గా వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎస్పీ అపూర్వరావుతో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారితో పాటు గుత్తా అమిత్‌రెడ్డి, పలువురు ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'అవంతిపురంపై అధికారుల అలసత్వం'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మండలంలోని అవంతిపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ అన్నారు. గురువారం అవంతిపురం గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేదలు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక సంవత్సరాలు నుండి తాటాకు గుడిసెలలో బస్తాలతో నిర్మించుకున్న ఇండ్లలో నివసిస్తూ కటిక పేదరికం అనుభవిస్తున్నారని అన్నారు. పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరం కూడాలేని అవంతిపురం గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇప్పించాలని ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందించాలని వారు కోరారు. సమస్యల సాధన కోసం జులై 3న నిర్వహించే కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు పతాని శ్రీను, పర్వతం లింగయ్య, సైదులు, కోటయ్య, వెంకన్న, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -4 పరీక్షకు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జూలై 1న జరగనున్న గ్రూప్ 4 రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం నకిరేకల్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్లగొండ రూట్‌లలో నార్కట్‌పల్లి డిపో నుంచి ప్రత్యేక బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ వెంకటమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష సమయంలో అనుకూలంగా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## కమిషనర్ సార్.. కాస్త సరి చేయరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడలో దేవరకొండ రోడ్డు నుండి అర్జున్ కాలనీకి వెళ్లే రహదారిని సరి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపెల్లి సత్తయ్య గురువారం ఒక ప్రకటనలో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణ చారిని కోరారు. కాలనీకి వెళ్లే దారిలో పెద్ద గుంతలు పడి నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ అనేకసార్లు విషయాన్ని తెలియపరచిన ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. రోడ్డు సరిగా లేక రోడ్డు గుంతల మయంగా నీటితో నిండి వాహనదారులు, చుట్టుపక్కల ఇండ్ల వారికి తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి తాత్కాలికంగా మట్టి పోయించి అనంతరం సీసీ రోడ్డు వేయించాలని కోరారు.

## హరిబాబు మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన భూశెట్టి హరిబాబు మరణం బాధాకరమని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం నసర్లపల్లి గ్రామంలో భూశెట్టి హరిబాబు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపి బూశెట్టి హరిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పున్‌రెడ్డి సుమతి రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీను, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి పరమేష్, పున్‌రెడ్డి మణికాంత్‌రెడ్డి, ఆకుల కిరణ్‌కుమార్, భీమయ్య, మధు, కుమార్, విష్ణు, శ్రీకాంత్, సిరసనగండ్ల శ్రీను, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## అందరికీ విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అందరికీ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని ముస్లిం మత పెద్ద హాఫిజుద్దీన్ పాషా ఇంట్లో దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన జెడ్పీహెచ్ఎస్ స్కూల్ పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు, కాస్మటిక్స్ అందజేశారు.

**పరామర్శ**

మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ మగ్గం పాషాకు గురువారం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా స్థానిక శ్రీనివాసరాజు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతన్ని ఆస్పత్రిలో పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మెషిన్ అలీ, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు సలీమ్, ఖాదర్ భాయ్, ఇలియస్, మాజీ కౌన్సిలర్ మజీద్, గుడిపాటి సైదులు బాబు, మత పెద్దలు మౌలానా వలివుల్లా, ముఫ్తి ఇమ్రాన్, మౌలానా జావిద్, హాఫీద్ ఆమినోద్దీన్, మహ్మద్ బాబా, కుర్యావలి, యువకులు సమద్, జానీ బాయ్, గౌస్ బాయ్, ఈసాహ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

జూలై 1వ తేదీన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-4 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్పీ కే.అపూర్వరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 53123 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నందున వీరి కోసం మూడు సబ్ డివిజన్ పరిధిలో188 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, 15 మంది సిఐలు, 42 మంది ఎస్ఐలు, 427 మంది కానిస్టేబుల్‌లతో బందోబస్తు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షా సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించ కూడదు అని పేర్కొన్నారు.

# సాయి చందుకు నివాళ్లు



చిట్యాలటౌన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రముఖ గాయకులు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ సాయి చంద్ గుండెపోటుతో హఠాత్మరణం చెందడంతో గురువారం నార్కట్‌పల్లి పట్టణంలో బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల మాజీ జడ్పీటిసి దూదిమేట్ల సత్తయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అచ్చాలుగౌడ్, డిప్యూటీ తశీల్దార్ రామోజీ మండల పార్టీ అధ్యక్షులు సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మా మట్టిపల్లి శ్రీను, లోకి రాంబాబు, జిల్లా పృథ్వీ రాజ్, సంపత్,పు రవి, సంపత్,మదాసు విజయ్, రాజు,మణి తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్ :** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్, ప్రముఖ గాయకుడు సాయి చందు ఆకస్మికంగా మృతి చెందగా గురువారం పలువురు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, రూపాని రామచంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్ కొసనం అశోక్, జిట్ట బిక్షం, జిట్ట శేఖర్, బుగ్గ రాములు, ఎస్కేఅక్రమ్, కొండ కింది వెంకటరెడ్డి, పాలభిక్షం, సల్ల రాజు, అల్లే శ్రీహరి, నూనె శ్రీకాంత్, గాలి ఆంజనేయులు, బెల్లం ప్రవీణ్, ఎల్లంల వీరయ్య కడారి దేవేందర్, మైనంపాటి భాస్కర్‌రెడ్డి, మైల పవన్, తదితరులు పాల్గొన్నారు.

సాయి చందు మృతికి నివాళులర్పించిన జిట్ట నగేష్

ప్రజా కళాకారుడు ప్రజా గాయకుడు సాయిచంద్ (49)అకాల మరణం పట్ల ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు జిట్ట నగేష్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆట, మాట, పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి, చైతన్యం రగిలించిన సాయి చంద్ మృతి కళారంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ప్రస్థానంలో వారు పాడిన పాటలు ప్రజల నాలుకలలో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు.

**చింతపల్లి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతి పై టిఆర్ఎస్వి చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి చింతపల్లి మండల కేంద్రంలో చిత్రపటానికి పూలమాలలు వేసి



నార్కట్‌పల్లి

మూగబోయిన స్వరానికి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికర్ ప్రసాద్, వందనపు ఆంజనేయులు, రమేష్, ఎర్ర వెంకటయ్య, ఆరెకంటి యాదగిరి, గార్లపాటి రవిచంద్ర, కర్నాటి శంకర్, వింజమూరి కళ్యాణ్, దుబ్బ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**కేతేపల్లి :** తెలంగాణ ఉద్యమ సారధి గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు ఆకల మరణానికి చింతిస్తూ గురువారం



నకిరేకల్

కేతేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నివల్లర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ మట్టి సునీత సల్మాన్, మలిదశ పోరాట యోధుడు దోమలపల్లి సంపత్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

**నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ వేద సాయి చందు అకాల మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు తోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**చండూర్ :** తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి నేటి వరకు తన పాటతో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప గాయకుడు సాయి చందు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. గురువారం గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన సాయి చందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కౌన్సిలర్లు తోకల వెంకన్న, కోడి వెంకన్న, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, సింగిల్ విండో వైస్ చైర్మెన్ గుండమల్ల శ్రీనివాసులు, మోగదాల దశరథ, సర్పంచులు. నల్ల లింగయ్య నందికొండ నర్సిరెడ్డి, కావలి ప్రసాద్, మొగదాల వెంకటేశం, నకిరకంటి రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## గోపయ్య విగ్రహ ఆవిష్కరణ

**నవతెలంగాణ-కోదాదరూరల్**

భారత్ పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన నాయక్ పీ.గోపయ్య విగ్రహాన్ని ఇండియన్ వెటరన్స్ ఆధ్వర్యంలో జులై రెండున ఆవిష్కరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ చౌదరి ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశానికి వారు చేసిన సేవలను ప్రతి ఒక్క భారతీయుడు గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. అందులో భాగంగానే మొట్టమొదటిసారిగా ఇండియన్ వేటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నాయక్ గోపయ్య విగ్రహాన్ని పట్టణంలోని లారీ ఆఫీస్ దగ్గర ప్రధాన రహదారిపై ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ సైనిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాయి చందుకు నివాళ్లు

**నవతెలంగాణ-నాగారం**

తెలంగాణ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ పుట్ట సాయి చందు ఆకస్మిక గుండెపోటుతో మరణించారు. గురువారం నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బోయిని లింగమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు బండ గొర్ల ఎల్లయ్యయాదవ్, పాముకుంట్ల ఎల్లయ్యగౌడ్, బొమ్మగాని నాగయ్య, బట్టు కొమురెల్లి, యుగంధర్, అనిల్, గంట మల్లేష్, సోమేశ్, కృష్ణ, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

**●యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు**

**నవతెలంగాణ-కోదాదరూరల్**





ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు అన్నారు. గురువారం పట్టణంలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రాంతీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కోర్టు కేసులను ప్రభుత్వం తొలగింపు చేసి బదిలీల, పదోన్నతుల ప్రక్రియ సజావుగా కొనసాగేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, పారిశుద్ధ్య కార్మికులను నియామకం చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజన హెల్పర్లకు పెంచిన 3000 రూపాయలను అమలు పరచాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ కాస్ట్ పెంచాలని తెలిపారు. జులై 1వ తేదీ నుండి నూతన పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు అందేటట్లుగా ప్రభుత్వం చూడాలన్నారు. అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియామకం చేయాలన్నారు. మన ఊరు మన బడిలో పెండింగ్‌లో ఉన్న పాఠశాల భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. యూటీఎఫ్ చేపట్టే పోరాటాలకు ఉపాధ్యాయులు తరలిరావాలన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పీ. శ్రీనివాస్‌రెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, లక్ష్మీనారాయణ, మండల బాధ్యులు మాతంగి శ్రీనివాస్, మాండవ ఉపేందర్, ఆంజనేయులు, మోతిలాల్, నక్క శ్రీనివాస్, బాలరాజు, నూకతొట్టి శ్రీనివాస్, పాండురంగాచారి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**నవతెలంగాణ-కోదాదరూరల్**



బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆకలితో ఉన్న పేద వాళ్లకు కడుపు నింపాలని మనకున్న సంపదలో ఎంతో కొంత దానం చేయాలని బక్రీద్ పండుగ ఉద్దేశం అన్నారు. నేటి త్యాగాలతోనే భవిష్యత్ తరాలకు సంక్షేమం కలుగుతుందన్నారు. ముస్లిం సోదరులందరూ బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు. నియోజకవర్గ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలను ఆలింగనం చేసుకొని సోదర భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించాలి



**నవతెలంగాణ-సూర్యాపేట**

అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు వల్లపుదాసు సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏడవ వార్డులో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సుమారు 20వేల మందికి సొంత ఇండ్లు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతుందని ఇవి ఏ మూలకు సరిపోవని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. సూర్యాపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని వీటి నిర్మూలనకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టౌన్ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, స్థానికులు రాచూరి జానకి రాములు, నరసమ్మ ,భవాని ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు బదులు మురుగు నీరు వస్తుందని నిరసన

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



మున్సిపాలిటీ సరఫరా చేసే త్రాగునీటి పైపుల ద్వారా మిషన్ భగీరథ నీరు బదులు మురికి నీరు వస్తుందని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దేవవరం మల్లేశ్వరి ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి పైపుల ద్వారా మురుగునీరు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే నీరు గత కొంతకాలంగా సరఫరా అవుతుందని, ఈ విషయం మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఒకవైపు ఎంతో ఘనంగా ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తున్నామని చెప్పుతున్నప్పటికీ హుజూర్‌నగర్‌లో మాత్రం అందుకు భిన్నంగా మురికి నీరు వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే పూర్తిస్థాయిలో పట్టణంలోని అన్ని ప్రాంతాలకు మంచి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్వ పిచ్చమ్మ , దేవరం ఆదిలక్ష్మి, వనిత, ప్రశలక్ష్మి, చిన్నగాని మౌనిక, దేవరం సుజిత, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-నాగారం**

తిరుమలగిరి పట్టణ కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేలాదిగా ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కిషోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం కొట్టడం పక్కా అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యరళ రాంరెడ్డి, గుండగాని అంబయ్య, యానాల నరసింహారెడ్డి, మల్యాల అశోక్, దోమల బాలమల్లు అంజయ్య, ఈరేటి అంజి, తరాల ఆంజనేయులు, పొదిల రమేష్, తీగుళ్ల ప్రశాంత్, కుంభం కరుణాకర్, బోయిని లింగమల్లు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్** :తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి నియోజకవర్గ ప్రగతి నివేదిక సభకి మండల నుండి బీఆర్ఎస్ నాయకులు బారి సంఖ్యలో తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలోఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి , జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఉన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ చైర్మెన్ బంగారు రాజు సంస్మరణ దినోత్సవం

**నవతెలంగాణ-పాలకీడు**



మండలంలోని భవానిపురం డక్కన్ సిమెంట్స్ పరిశ్రమలో, యాజమాన్యం ఆ సంస్థ చైర్మెన్ మంతెన బంగారు రాజు సంస్మరణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించింది. సిబ్బంది యాజమాన్యంతో పాటు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన 3000 మందికి పైగా ప్రజలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈనెల 19న ఆయన తమ నుండి దూరమవడం అత్యంత బాధాకరమని, సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు అభిప్రాయపడ్డారు. సిబ్బందికి, కార్యక్రమానికి హాజరైన ప్రజలకు యాజమాన్యం భోజన వసతిని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు మోతిలాల్, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ మీసాల ఉపేందర్, విజయ వెంకట్, పాత్రికేయులు,నాయకులు నిమా నాయక్, మరియదాసు, ప్రేమ్ కుమార్, విజయ్, కత్తి దానయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో నిర్బంధించడం అప్రజాస్వామ్యం

**నవతెలంగాణ-తుంగతుర్తి**

ప్రజాస్వామ్య దేశంలో అక్రమ అరెస్టులతో నిర్బంధించడం,ప్రజాస్వామిక హక్కులను అవహేళన చేయడమేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, బీఎస్పీమండల అధ్యక్షులు కొమ్ము జయరాజ్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ వస్తున్నారని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని తెలిపారు. ఏ విధమైన కార్యక్రమానికి పిలుపునివ్వకపోయినా ఎందుకు అరెస్టు చేశారో అర్థం కావడం లేదని అన్నారు. వారి వెంట కత్తుల నరేష్ తదితరులు ఉన్నారు.

## రైతుల బ్యాంకు లావాదేవీలను నిలుపుదల చేయడం తగదు

**●వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

**నవతెలంగాణ- చివ్వెంల**

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు రైతుల బ్యాంకు లావాదేవీలను నిలుపుదల చేయడం మూలంగా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రైతుల లావాదేవీలను యథావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం చివ్వెంల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతుల రుణమాఫీని చేస్తామని అధికారంలోకి వచ్చి 9 ఏండ్లవుతున్నా నేటికీ రుణమాఫీ చేయలేదన్నారు. బ్యాంకులు రైతులు వివిధ అవసరాల కోసం దాచుకున్న డబ్బులను అలాగే ఇటీవల రైతుల పెట్టుబడి సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు డబ్బులు బ్యాంకుల్లో జమ అయ్యిందని కానీ తీసుకోవడానికి బ్యాంకుల దగ్గరికి వెళితే రుణమాఫీ అయితేనే బ్యాంకులు లావాదేవీలను కొనసాగిస్తామని లేకుంటే అప్పటివరకు నిలిపివేయడం జరుగుతుందని బ్యాంకు అధికారులు చెబుతున్నారని తెలిపారు. దీని మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది రైతులు పిల్లల పెళ్లిళ్ల కోసం, వైద్య సహాయం కోసం, విద్య కోసం తదితర అవసరాల నిమిత్తం బ్యాంకులలో డబ్బులను దాచుకున్నారని రుణమాఫీ కాలేదనే పేరుతో బ్యాంకులు రైతాంగం దాచుకున్న డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఎరువులు ,విత్తనాలు, పురుగుల మందులు కొనేందుకు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకునే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బ్యాంకు అధికారులతో చర్చించి బ్యాంకు లావాదేవీ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడ్తామనిహెచ్చరించారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

**●వ్యకాస జిల్లా ఉపాధ్యాక్షులు పోసనబోయిన హుస్సేన్**

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఉపాధ్యాక్షులు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపురం గ్రామంలో 25 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించిన ప్రభుత్వం కేవలం ఇండ్లను అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారినప్పటికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి కలగజేసుకుని నిధులు మంజూరు చేసి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేయడం లేదన్నారు. ఈ గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్న నేటికి పూర్తి చేయకపోవటం మూలంగా పేదలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని లేనియెడల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామల కృష్ణారెడ్డి, పంగ గోవిందు, కదిర సత్యనారాయణరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

**నవతెలంగాణం-హుజూర్ నగర్‌టౌన్**



ఉద్యోగ ,ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు తెలిపారు. గురువారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల ప్రాంతీయ సమావేశం జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోని బదిలీలు, ప్రమోషన్లు ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే జరపాలని, పెండింగ్‌లో ఉన్న రెండు డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్సి కమిటీ ఐఆర్ వెంటనే ప్రకటించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికురాలు(స్కావెంజర్) నియమించాలని, మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవేతనం రూ.3వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి ఆడమ్, రెండు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు చెన్నా సైదులు, బొల్లం వెంకటేశ్వర్లు, రేపాకుల రామకృష్ణ, చిక్కుళ్ళ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**●ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

**నవతెలంగాణ-కోదాదరూరల్**



సీఎం సహాయనిది ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కోదాడ పట్టణం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే మండలాలకు చెందిన 137మంది లబ్దిదారులకు రూ 60.67లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు అందజేసి మాట్లాడారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీ లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వేడుకలతో సమస్యలు దూరం



**నవతెలంగాణ-కోదాదరూరల్**

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య, విశ్రాంత అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జూన్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా సంఘ కార్యాలయంలో వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలను చేపడుతున్న కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు. రాంబాబు, కార్యదర్శి వై.లక్ష్మీ నరసయ్య జిల్లా సెక్రటరీ విద్యాసాగర్ రావు,చిగురుపాటి. వరప్రసాద్, ఎం, వెంకటేశ్వరరావు,శోభారాణి, భ్రమరాంబ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సైదిరెడ్డి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**



ఈద్గా అభివృద్ధికి కొంత కృషిచేస్తానని స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ గత ప్రభుత్వాల కంటే బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎక్కువగా ముస్లీంలు అభివృద్ధి చెందుతున్నారని, పట్టణ ప్రాంతాలే కాకుండా మారుమూల ప్రాంతాల సైతం మసీదులు, ఈద్గాల అభివృద్ధి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, స్థానిక ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతకు జాగ్రత్తలు తీసుకోవాలి

**●ఆహార భద్రత ప్రత్యేక తనిఖీ అధికారి కళ్యాణ్ చక్రవర్తి**

**నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**



ఆహార నాణ్యత కోసం హోటల్ యజమాన్యులు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఆహార ప్రత్యేక తనికి అధికారి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. గురువారం స్థానిక తిరుమల గ్రాండ్ సమావేశ మందిరంలో వివిధ హోటల్స్ యాజమాన్యాలకు నిర్వాహకులకు,హెూటల్స్ లో పనిచేయు సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఆహార నాణ్యత కల్తీ పై అవగాహనా కార్యక్రమాన్ని ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార కల్తీకి సంబంధించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కల్తీ చేస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిలువ ఉంచిన ఆహార పదార్థాలు ప్రమాణాల మేరకు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.ఆహారాన్ని వేడివేడిగా అందించాలని, ఎప్పటికప్పుడు మూతలు ఉంచాలని, ఆహారము తయారు చేసే పరిసర ప్రదేశాల్లో శుభ్రత పాటించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఆహార విక్రయదారులు విధిగా లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. లైసెన్సు లేకుండా ఆహార ఉత్పత్తుల విక్రయం చేసిన వారికి 50 వేల నుంచి 5 లక్షల వరకు పెనాల్టీ విధించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ లైసెన్సులను నోటీసు బోర్డుల యందు అందరికీ కనిపించే విధంగా పెట్టుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలపై ప్రత్యేక బోధకులు అంజనేయులు విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ చీఫ్‌పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**● సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్**

**నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**



భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మతోన్మాదం బుసలు కొడుతున్న ఉత్తరప్రదేశ్ లో రాజ్యాంగ హక్కులను పరిరక్షించడానికి, కుల అణచివేతను వ్యతిరేకించడానికి 2015లో భీమ్ ఆర్మీని స్థాపించారని తెలిపారు. దీని నాయకుడైన చంద్రశేఖర్ ఆజాద్ అనతికాలంలోనే దళితులను, బహుజనులను సంఘటిత పరిచి ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రత్యర్థిగా మారాడన్నారు. కార్యకర్త ఇంటిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వస్తున్న ఆజాద్ ను వెంబడించి కాల్పులు జరిపారన్నారు. ప్రశించే వారిపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు చేస్తున్న దాడులకు ప్రజాస్వామిక వాదులు ఖండించలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జిల్లా నాయకులు సింహాద్రి,జీవన్, పర్శురామ్, శైలజ, పద్మ సునీల్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు

**నవతెలంగాణ -తుంగతుర్తి**

ప్రగతి నివేదన సభతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని,భయంతో వణికి పోతున్నారని బీఆర్ఎస్ మండల తాటికొండ సీతయ్య అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జరుగుతున్న ఈ సభకు ప్రజలు గురువారం స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమకార్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా 5000 కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. ఎన్నికలు ఏవైనా ఎప్పుడు వచ్చినా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీదే గెలుపని. ఈ ప్రగతి నివేదన సభతోనే గాదరి కిషోర్ కుమార్ గెలుపు ఖాయమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ రమేష్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకన్న ,ఎల్లబోయిన బిక్షం ,పూసపల్లి శ్రీనివాస్, గుసుగంటి సంతోష్, గోపగాని వెంకన్న ,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి నివేదన సభకు కదిలిన మహిళా లోకం**

నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే విద్యార్థి ఉద్యమ నాయకుడు స్థానిక శాసనసభ్యులుగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఉండడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి అన్నారు.గురువారం తిరుమలగిరి మండలంలో జరిగే ప్రగతి నివేదన సభకు గ్రామం నుండి 150 మంది మహిళలతో బయలుదేరి మాట్లాడారు.ఈ మేరకు నియోజకవర్గంలో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.నేడు నిర్వహించే ప్రగతి నివేదన సభ నియోజకవర్గ చరిత్రలో మరుపురాని సంఘటనగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## అడ్డు తొలగించారు..అడ్డంగా వేసి వదిలేశారు

**నవతెలంగాణ-నూతనకల్**

మండల కేంద్రంలో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులు మూడు రోజుల క్రితం కొమ్మలను నరికేసి రోడ్డు పక్కనే పడేశారు. వాటిని తొలగించకపోవడంతో రోడ్డుపై అడ్డం రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు నరికి మూడు రోజులు అయినప్పటికీ,ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ విద్యుత్ శాఖ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయంగామారింది. తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక శ్రద్ధతో సుమారు మూడు కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ కొంతమంది దుకాణాదారులు వ్యర్థ పదార్థాలను రోడ్డు పై నిర్లక్ష్యంగా వేయడంతో పాటు, ఇప్పుడు విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా కొట్టివేసిన చెట్ల కొమ్మలను తొలగించాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు వస్తువుల అభిలాష్, ఉప్పల శాంతి కుమార్ కోరారు. గురువారం జిల్లాకేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమితి సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు లో టై,బెల్టు, షూ ,యూనిఫామ్ ,పుస్తకాల పేరుతో సొంత రేట్లు నిర్ణయించుకొని తల్లిదండ్రుల నుండి అధిక ఫీజు, వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, చిప్పలపల్లి ధనుష్, పత్తి ప్రకాష్, నాగారం రామ్ చరణ్, సూరారం కళ్యాణ్, బూడిద సాయి చరణ్ లు పాల్గొన్నారు.

## పీవైఎల్ జిల్లా మహాసభ కరపత్రం విడుదల

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 30న నిర్వహించనున్న పీవైఎల్ 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ జూలై 4 ,5 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందు పట్టణంలో రాష్ట్ర మహాసభను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంచు ఆంజనేయులు,గ్యార నరసింహులు, నమిలే ఎల్లయ్య ,గ్యార మహేందర్, కార్మిక నాయకులు సుంచు రాములు, ఇప్ప బిక్షపతి, గ్యార మాతయ్య, బీబీ నగరం పోచయ్య, నరేందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి సమ్మెలోకి జీపీ కార్మికులు

నవతెలంగాణ -మోటకొండూర్



సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు, ఉద్యోగులు జులై 6నుండి సమ్మెలోకి వెళ్లనున్నట్టు గ్రామపంచాయతీ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ తెలిపారు. గురువారం సమ్మె నోటీస్‌ను ఎంపీడీవో వీరస్వామికి అందజేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ చైర్మెన్ కొల్లూరు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలని 30శాతం పీఆర్సీ ప్రకారం రూ.19వేలు కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల చైర్మెన్ కొల్లూరు ఆంజనేయులు, జిల్లా కన్వీనర్లు గడ్డం ఈశ్వర్, బందెల బిక్షం, మండల నాయకులు ఆడెపు స్వామి, గోసంగి పరమేష్, భోగారం వీరస్వామి ,బొట్ల గణేష్ ,గంధముల నరసింహ , బోట్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ దొంగలపై ఉక్కు పాదం మోపాలి

•ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

నవతెలంగాణ - భువనగిరి



రైల్వే ట్రాక్ దొంగలపై ఉక్కు పాదం మోపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ చేరికలు సంఘం చైర్మెన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం రైలు ప్రమాదంలో మృతి చెందిన హుజురాబాద్ నియోజకవర్గంకు చెందిన ముప్పు శ్రీకాంత్ మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఆయన సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైల్వే ట్రాక్ పై కొందరు దుండగులు రైల్లో ప్రయాణిస్తున్న శ్రీకాంత్ చేతిలో ఉన్న సెల్ ఫోన్లు లాక్కోవడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. కమలాపూర్ మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ తల్లిదండ్రులు కష్టపడి చదివించగా ఇన్ఫోసిస్ లో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని అండగా ఉంటూ పోషించేవాడన్నారు. సెలవు దినం కావడంతో గ్రామానికి వచ్చే క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే ట్రాక్‌లపై దొంగలపై ఉక్కు పాదం మోపేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకోవెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, ఆలూరు నియోజకవర్గ నాయకుడు పడాల శ్రీనివాస్, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ బలరాం, నాయకులు రాస వెంకట్, జనగాం నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రేమ్ చందర్ రెడ్డిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం



గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి తన భార్య ఎంపీపీ పదవిని అడ్డం పెట్టుకుని అంగడి స్థలాన్ని కబ్జా పెట్టినందుకు అరెస్టు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని కబ్జా పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేస్తే గత సంవత్సరం అప్పటి ఎస్ఐ యుగంధర్ తో కుమ్మక్కై తమపైన అక్రమ కేసులు బనాయించినట్టు పేర్కొన్నారు. ఆ కేసుకు సంబంధించి నేడు కోర్టుకు హాజరుకావాలని తమకు సమన్లు పంపించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మందుగుల బాలకృష్ణ,సూరెపెల్లి శివాజీ,చిలువేరు అంజయ్య,వలిగొండ యాదగిరి,రమేష్,యాదగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా సుదర్శన్

నవతెలంగాణ -బీబీనగర్



ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ అరిగే సుదర్శన్ మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా అరిగే సుదర్శనకు నియామక పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు, సందర్భంగా కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, లక్కారం మాజీ సర్పంచ్ మచ్చ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్, బాబు, సత్యనారాయణ, విజయ్ కుమార్ స్థానిక నాయకులు గణేష్, కనకబోయిన గోపాల్, ప్రేమ్ కుమార్, గంగాధర్ శంకరయ్య, పెంటయ్య, నరసింహ, ఆరుముళ్ళ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పాల సంఘం చైర్మెన్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బండ సోమరం గ్రామానికి చెందిన పాల సంఘం చైర్మెన్ మజ్జిగ నరసింహ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాటిక జంగయ్య యాదవ్, సభ్యులు నల్లమాస బాలరాజ్, నల్ల మాస్ జంగయ్య, గోపాల్, మజ్జిగ రాజు, శ్రీను, నుచ్చు కుమార్, నల్లమాస రాజుపాల్గొన్నారు.

## బాయిలర్ పెరుగు ప్లాంట్ విస్తరణ ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



నార్మల్ మదర్ డెయిరీ పెరుగు ప్లాంట్ బాయిలర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గురువారం నార్మల్ మదర్ డైరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం నల్లగొండ, రంగారెడ్డి నూతన బ్రాండ్ పాల ప్యాకెట్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నార్మల్ డెయిరీపాలకవర్గ సభ్యులు, దొంతిరి సోమిరెడ్డి, ఎ.గాలిరెడ్డి, కే రామ్ రెడ్డి, సిహెచ్ వెంకటరామారెడ్డి,పి వెంకటరామరెడ్డి, సిహెచ్ సురేందర్ రెడ్డి, కే జయశ్రీ, ఉప్పల్ వెంకట్ రెడ్డి, ఆర్. లక్ష్మీనరసింహారెడ్డి కే.జలంధర్ రెడ్డి, కే. అలివేలు, రంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాండు,రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల అభివృద్దే లక్ష్యం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

సీఎం కేసీఆర్ రైతుల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని రైతుల రైతుబంధు రైతు బీమా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే ఉందని బీఆర్ఎస్ యువజన మండల నాయకులు సొంటెం ప్రవీణ్ అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులకోసం ప్రాజెక్టులు నిర్మించి సాగునీరందిస్తున్నారన్నారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ ,కరుణాకర్, సుమన్, ఉపేందర్ ,బాలు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడి రవిచంద్రకు సన్మానం

నవతెలంగాణ -రామన్నపేట



రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి రవిచంద్ర టిపీసీసీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్ లను వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్




నవతెలంగాణ -ఆలేరుటౌన్

సమిష్టి ప్రయోజనం కోసం, వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడ్డప్పుడే సమాజ హితం జరుగుతుందని,త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ గొంగిడి సునితమహేందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ సందర్భంగా పట్టణంలో గురువారం ముస్లింలకు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు. మైనారిటీ అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని వివరించారు.

**ప్రార్థనలు**

ఆలేరు పట్టణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం అలైబాలాయి తీసుకున్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద బిక్షమయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి ,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిలు జనగాం ఉపేందర్ రెడ్డి ,బీర్ల ఐలయ్యలు, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

**భువనగిరి :** జిల్లాలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలతో గురువారం నిర్వహించారు. పలు పార్టీలు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడ్డప్పుడే సమాజ హితం జరుగుతుందని,త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని చెప్పారు.

**సర్వమత సౌభ్రాతృత్వమే భారతదేశం**

**డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

సర్వమత సౌభ్రాతృత్వమే భారతదేశమని డీసీసీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం భువనగిరి ఈద్గా వద్ద మైనార్టీలను సోదరులు కలిసి అలై బలాయి తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతాలకతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీస్కుట్ల సత్యనారాయణ నాయకులు అవేస్ చిస్తి పాల్గొన్నారు.




**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీలో గురువారం ముస్లింలు బక్రీద్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిమ్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అలయ్ బలయ్ తీసుకుంటూ ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, వివిధ పార్టీల నాయకులు ముస్లిమ్ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.




## అందుబాటులో అన్ని రకాల రసాయన ఎరువులు

• సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలోని పీఏసీఎస్ సంఘ భవనంలో అన్ని రకాల రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎస్.లింగోటం గ్రామంలోని ఎరువుల గోదాం, సంఘం మరమ్మతుల భవనం, ప్రహరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సీడీపీ నిధులు పది లక్షలతో సంఘం భవనానికి మరమ్మత్తులు, ప్రహరీ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో సంఘం భవనంలో ఎరువుల అమ్మకాలు ప్రారంభించామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్, సర్పంచ్‌లు ఆకుల సునీతశ్రీకాంత్, చౌట వేణుగౌడ్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, సింగిల్‌విండో మాజీ చైర్మెన్ చీరిక సంజీవరెడ్డి, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, బోరెం నర్సిరెడ్డి, బాతరాజు సాయిలు, దుబ్బాక శశిధర్‌రెడ్డి, దౌడి బాలరాజు, పానుగోతు సూర, కోరమండల్ కంపెనీ ఎమ్‌డి లక్ష్మణ్, ఢిల్లీ మాధవరెడ్డి, సీఈఓ రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి పండుగ

నవతెలంగాణ - భువనగిరి




జిల్లాలోని దేవాలయాల వద్ద తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు రామకృష్ణ హరే రామ హరే కృష్ణ మఠాలలో భక్తులు కీర్తనలు పాడారు .దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించి ఉపవాస దీక్షలు నిర్వహించారు. భువనగిరి పాత బస్టాండ్ లోని హరే రామ హరే కృష్ణ మఠం వద్ద ప్రత్యేక అలంకరణతో శ్రీకృష్ణుని అలంకరించి 24 గంటల పాటు కీర్తనలు చదివారు. శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని హరే రామ హరే కృష్ణ మఠం నిర్వాహకులు దిడ్డికాడి హరి తెలిపారు.

**ఆలేరుటౌన్ :** ఆలేరు పట్టణంలో గురువారం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు భక్తులు శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, మంగళగిరి వరదరాజులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి అధికారి సత్యనారాయణ, నంద గంగేష్, పత్తి సతీష్ , యేలుగల కుమారస్వామి, ముప్పిడి సత్యనారాయణ,మంచన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిశునికి రూ.2.51వేల విరాళం



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 6 వెండి కళాశాల తయారీ నిమిత్తం 2 లక్షలా 51వేల నగదును గురువారం పట్టణానికి చెందిన గౌలికర్ శ్యామలాల్ కుటుంబ సభ్యులు దేవస్థానం ఏఈఓ గజ్వేల్ రఘుకు అందజేశారు .ఈ సందర్భంగా శ్యామలాల్ మాట్లాడుతూ గౌలికార్ నర్సోజి జ్ఞాపకార్థం తాము ఈ నగదును దేవస్థానం కు అందజేశామన్నారు.ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పేద ప్రజలకు ఆపదలో అండగా ఉంటా

•టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-గుండాల



ఆలేరు నియోజకవర్గ పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా వుంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన నర్రాముల సోమన్న,అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చుక్క యాదయ్య,ప్రమాదశాత్తు తాటి చెట్టు పైనుండి కాలుజారి పడిన గీత కార్మికుడు పొన్నగాని నరేందర్ గౌడ్,మేకల కాపరులు ఉప్పుల సత్తయ్య,ఉప్పుల లింగమల్లు లకు చెందిన 34 మేకలు పిడుగు పాటుతో మృతి చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరుపు యాదగిరి గౌడ్,గుండాల,ఆలేరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి,కొండ్రాజు వెంకటేశ్వర రాజు,పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్,ఎంపీటీసీ కొర్న నరేష్,మండల యూత్ అధ్యక్షుడు పొన్నగాని నారాయణ గౌడ్ నాయకులు కేమిడి రవికుమార్,ఆకుల ఆంజనేయులు, బోనాశి కొండయ్య, లింగస్వామి, రాజు, నాగన్న, నరేష్,రమేష్,నాగన్న ,శ్రీనాథ్,కుమార్,మహేష్,గణేష్, మధుపాల్గొన్నారు.

**గుడిసె కవర్లు పంపిణీ**

**ఆలేరురూరల్ :** మండలంలోని కొల్లూరు గ్రామంలో బయటి కమ్మరి కులస్తులకు గుడిసెలకు పైకప్పు కవర్లను గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బయట కమ్మరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ టిప్పర్ వాహనాలు రోడ్డుపై వెళ్లనీయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణం నుండి గుండ్లగూడెం మీదుగా వరంగల్ వెళ్లే పాత జాతీయ రహదారి పై ఇకనుండి భారీ టిప్పర్ వాహనాలను వెళ్లనీయమని గుండ్లగూడెం మాజీ సర్పంచి జూకంటి పౌల్ అన్నారు. మెయిన్ రోడ్డుపై భారీ వాహనాల దాటికి ఏర్పడిన ప్రమాదకరమైన భారీ గుంతను గ్రామస్థులు, యువకులతో కలిసి గురువారం పరిశీలించారు.గుంతలు ఏర్పడటానికి కారణమైన భారీ వాహనాలను ఆపి ప్రమాదం జరిగే అవకాశం ఉందని జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. అనంతరం గుంత వద్ద పొంచి ఉన్న ప్రమాద హెచ్చరిక లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ,గ్రామస్థులతో పాటుగా కొంపల్లి సందీప్, గ్యార ప్రవీణ్, ఏసిరెడ్డి సత్తిరెడ్డి,లక్కాకుల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి చంద్ మరణం బీఆర్ఎస్‌కు తీరనిలోటు

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

ప్రముఖ గాయకుడు ఉద్యమ కారుడు తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఆద్యం పోసిన వ్యక్తి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మరణ వార్త తనని దిగ్భ్రాంతి కి గురిచేసిందన్నారు. గురువారం భువనగిరి పట్టణంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ తన పాటలతో ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. తెలంగాణ గడ్డ ఒక మంచి గాయకుణ్ణి కోల్పోయిందని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య నాయకులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్, గాయకుడు సాయిచంద్ చిత్రపటానికి సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె ఆనంద్‌గౌడ్, ఆకుల శ్రీకాంత్, కొత్త పర్వతాలు, పిట్టల శంకరయ్య, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పల్చం రమేశ్, ప్రకాశ్‌రెడ్డి, బాతరాజు యాదయ్య, చెన్నగోని రామస్వామి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్, ప్రముఖ గాయకుడు సాయి చందు చిత్రపటానికి గురువారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పునర్నిర్మాణంలో సాయి చందు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశ్, నాయకులు దూసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయి చందు మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు. గురువారం మండలంలోని మంతాపురి గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తనదైన శైలిలో పాటలు పాడుతూ సమాజంలో ఒక గుర్తింపు పొందిన వ్యక్తి సాయి చందు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో




బిడ్డలను కోల్పోయిన ఎంతోమంది తల్లుల దుఃఖశోకం నుండి బయటకు రావాలని పాటలు పాడి వారిని పాటల ద్వారానే ధైర్యం నింపిన వ్యక్తి సాయి చందు అని కొనియాడారు.

**ఆలేరుటౌన్ :** తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో తన పాటతో భాగస్వామ్యమైన గాయకుడు, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మెన్ సాయి చందు మృతి పట్ల గురువారం పలువురు సంతాపం




ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత, మాజీ శాసనసభ్యులు , జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కే. నగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరి శంకర్ గౌడ్ సంతాపం తెలిపారు.

తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడంతో పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్.జిల్లా గ్రంథాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి.ఆర్టిఏ మెంబెర్ పంతం కృష్ణ.అంజన్ కుమార్ ముదిగొండ శ్రీకాంత్. మన్నె సంతోష్. ఆలేరు యూత్ అధ్యక్షుడు పూల శ్రావణ్ బింగి గణేష్, బెదరకోట దుర్గేష్ ,మాడిశెట్టి హేమేంధర్, సీసా. ప్రవీణ్, మహమ్మద్, పయాజ్ ,టింకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** తెలంగాణ ఉద్యమ కారుడు, తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రుతలుగించిన ఉద్యమ గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ మౌర్య సాయిచందు ఆకస్మికంగా మృతి చెందడంతో గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ జెల్లా డైరెక్టర్ జిల్లా వెంకటేష్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, కేశవదాసు ఉదయ్, మంద్ర నరేష్, బుర్రి రవి, గోదాసు శ్రీనివాస్, ఊట్కూరి శ్రీను, జవ్వాజి శ్రీకాంత్, కళ్యాణ్, జానీ ఉన్నారు.

# తొలి ఏకాదశి వేడుకలు

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

తొలి ఏకాదశిని పురస్కరించుకుని సాగర్‌లోని పైలాన్, హిల్ కాలనీలోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. సాగర్‌లోని ప్రధాన ఆలయాలన్నింటిలో తొలి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని వీఐపీ శివాలయం పుష్కరఘాట్‌లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉదయం నుండే కృష్ణానదిలో పుణ్య స్నానమాచరించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాగర్‌లోని వివిధ ఆలయాల్లో ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించి, స్వామి వారికి విశేషాలంకారము గావించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వచ్చి పూజలలో పాల్గొన్నారు.

**చింతపల్లి :** వేణుగోపాల స్వామిని దర్శించుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో వెలసిన గొప్ప మహిమానితమైన వేణుగోపాల స్వామిని ఆ గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ , యంపీపి జాను యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాశగొని వెంకటయ్య, అంకం శ్రీను, అంకం ప్రవీణ్, కర్రే సాయి, జమ్ముల వెంకటయ్య, అంకం మోహన్, చంద్రయ్య, పాలకూర యాదయ్య, పాలకూర కృష్ణయ్య, మొల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ

**చండూర్ :** చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారిని శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గజ్జెల కృష్ణా రెడ్డి, జిల్లా నాయకులు కురుపాటి సైదులు, జక్కల శ్రీను,బొమ్మకంటి సైదులు, సోము రవి కుమార్, కారింగు శ్రీకాంత్, దొంతరగొని వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** తొలి ఏకాదశి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో గురువారం ఉదయం సామూహిక శ్రీ సాయి సత్య వ్రతములు నిర్వహించారు. బాలయ్య అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్ జ్యోతి వెలిగించి సామూహిక వ్రతాలు ప్రారంభించారు. గురుస్వామి జానకిరాముడు ఆధ్వర్యంలో వ్రతములు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మట్టయ్య సోమన్న, శ్రీనివాస్, బాబు, వెంకన్న, నాగన్న, విక్రం తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** తొలి ముక్కోటి ఏకాదశి సందర్భంగా గురువారం పట్టణంలోని రామాలయంలోనూ, సాయిబాబా దేవాలయంలోనూ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ త్రిపురమల్ల అంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, ట్రెజరర్ తోడుపునూరి శేఖర్, త్రిపురమాల నాగలక్ష్మి, ఓరుగంటి రాజ్యలక్ష్మి, టి. విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**మఠంపల్లి :** మట్టపల్లి మహాక్షేత్రంలో గురువారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతంపలికారు. అనంతరం ఎమ్మెల్యేకు అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్, చెన్నూరు మట్టపల్లిరావు, కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్,పాలకమండలి సభ్యులు కుమ్మరి కుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చివ్వేంల :** మండలంలోని ఉండ్రు గొండ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్నిగురువారం నిర్వహించారు. ఆలయపూజారి శ్రీమాన్ కృష్ణమాచార్యులు ఆద్వర్యంలో తిరుకల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో దూరప్రాంతాలనుంచి వచ్చికల్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయకమిటీవారు జూలై 3 న జరిగే శ్రీసుదర్శనహోమానికి రావాలని కోరారు.

# బక్రీద్ వేడుకలు

## ● పేదలకు మాంసం పంపిణీ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**


నార్కట్‌పల్లి

బక్రీద్ పండగ భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని పాత ఈద్గా వద్ద, మజిదే కరీం, రైల్వే స్టేషన్ అనంతపురం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు అలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా మాంసాన్ని పేదలకు పంపిణీ చేశారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు.


చండూరు

**నార్కట్‌పల్లి :** త్యాగానికి ప్రతీకైనా ఈదుల్ అజుహ వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద మౌలానా ఇస్మాయిల్ ప్రత్యేక నమాజ్, ఖుద్బ నిర్వహించారు. ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

**కేతపల్లి :** కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం ప్రజలు బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రత్యేక వద్ద, మసీదులలో ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు బక్రీద్ ఈద్ ఉల్ అదా పండగ సందర్భంగా కొర్ల పహాడ్ మజీద్ లో జరిగిన కార్యక్రమంలో మౌలానా ఎండి.నిజాముద్దీన్ పండుగ నమాజు చదివించి, కుర్బానీ గురించి వివరించారు. పండగ నమాజు చదివించినారు. మాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య కుమారుడు వేదాసు శ్రీధర్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నమాజు చదివిన వారిలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు ఎండి.యూసుఫ్ జానీ, ఎస్‌డి. ఇబ్రహీం, ఎస్‌కే.నాజం, ఎస్కే.జాకీర్, ఎస్‌కే, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** చండూరు మండలంలో బక్రీదు పండగను పురస్కరించుకొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక, అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు శు భాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముజాహిద్, కమ్రు, కరెంట్ షరీఫ్, సాదక్, నిరంజన్ అలీ, యూనస్, మునీర్, సజ్జు పాష, ఖలీల్, జిన్నా, లతీఫ్, జన్ను, పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ముప్తి మహమ్మద్ ఆధ్వర్యంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం మతపెద్ద ముక్తి మహమ్మద్ మాట్లాడుతూ ప్రజలు శాంతి సౌభాగ్యాలతో సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు. త్యాగానికి ప్రత్యేక బక్రీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు ఆస్మా నసీర్, ఎస్‌కే. మన్సూర్, ఎస్కే.సైదా ఖయుం, ఎస్‌కే.రసూల్, ఇబ్రహీం, రజాక్ బాబా, మేర, మిల్లు రహీం, ఎండి.భాష, ఎస్‌కే.మోయిన్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల కేంద్రంలో ముస్లింలు గురువారం ఘనంగా బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ముస్లింలు సామూహికంగా చేశారు.ఈ మేరకు మత గురువు మౌలానా అబ్దుల్ ఆహద్ మాట్లాడుతూ త్యాగానికి విశ్వాసానికి కరుణకు ఐక్యతకు ప్రతీక బక్రీద్ పర్వదినం అని అన్నారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ సైదులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదీనా మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్, అన్వర్, అలీ సాబ్, జాన్ సార్ ,దస్తగిరి, భాష ,అమీర్, మన్సూర్ అలీ, మీరసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**నవతెలంగాణ-చింతలపాలెం**



దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పలుఅభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గురువారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి మాట్లాడారు. 12 లక్షలతో నూతన అంగన్వాడీ కేంద్రం, మరో 5 లక్షల రూపాయలతో అంగన్వాడీ సెంటర్‌ని పునరుద్ధరణ, 13.60 లక్షలతో స్మశానవాటికలో నిర్మించిన నూతన వసతి భవనాన్ని, 10 లక్షలతో నిర్మించబోతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామము అభివృద్ధి చెందిన పట్టణాలతో పోటీ పడుతున్నాయని, మూడు సంవత్సరాల కాలంలో 30 ఏళ్ల అభివృద్ధితో ప్రతి గ్రామము నియోజకవర్గంలో వెల్లి విరుస్తున్నాయని, అభివృద్ధి, సంక్షేమం లో రాజీ పడేదే లేదన్నారు.అనంతరం మండల కేంద్రంలో బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులుకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, దొండపాడు సర్పంచు ఏ. పద్మ వెంకట రంగారెడ్డి, ప్రజాప్రతినిధులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దిని జాతర మహోత్సవం

**నవతెలంగాణ-నాంపల్లి**



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నాంపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామ పరిధిలో చిన్న రాయిని కొండ గుట్టపై సహజ సిద్ధంగా వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ ధరణి రాయినికొండ మహిషాసుర మర్దిని పురాతన దేవాలయంలో గురువారం తొలి ఏకాదశి జాతర మహోత్సవాన్ని ఆలయ పూజారి డాక్టర్ కె.వీర భోగ వసంత రాయలు ప్రజాపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొనగా జన సందోహం నడుమ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మాజీ ఎంపిటిసి కోరే ప్రమీల మురళి, ప్రముఖ వ్యాపారవేత్త కోట రఘునందన్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ గడ్డం వెంకటేశ్వర్లు సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో వ్యవస్థాపక పూజారి డాక్టర్ కొమండ్ల సాయిలు, లక్ష్మమ్మ, కొమండ్ల శ్రీను, డాక్టర్ భువిందర్, విజయ, లలిత, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీ.మెహలనోబిస్ జయంతి

**నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్**

పీసీ.మెహలనోబిస్ జయంతిని పురస్కరించుకొని 17 వ జాతీయ గణాంక దినోత్సవంను గురువారం కలెక్టరేట్, ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలంంలో ఘనంగా నిర్వహించారు. ప్రణాళిక అధికారి గూడ వెంకటేశ్వర్లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మెహలనోబిస్, 1946లో ఐక్యరాజ్యసమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రి వర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహా దారుడిగా, 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో కీలకపాత్ర వహించి, 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించి, రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ఎనలేని కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి వి. శ్రీనివాస రావు, టి.ఎన్.జి.వోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, మెప్మా పీడీ రమేష్ నాయక్, ఉప గణాంకాధికారులు ఎం. రాజేష్, బాదే లింగయ్య, పి. శ్రీనివాస్, చైతన్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఆర్‌డీఆర్

**నవ తెలంగాణ-సూర్యాపేట.**

జిల్లాలో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులకు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి. ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం స్థానిక గాంధీనగర్ లో మతపెద్ద అత్తార్ మౌలానా ను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు వేణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, పార్టీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.